క్లుప్తంగా

సీఆర్‌టీల సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యే ధనలక్ష్మికి వినతిపత్రం అందజేస్తున్న సీఆర్‌టీలు

రంపచోడవరం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీడబ్ల్యూ సీఆర్‌టీల యూనియన్ సభ్యులు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి బుధవారం వినతి పత్రం ఇచ్చారు. సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలని,12 నెలల మొత్తం వేతనం చెల్లించాలని కోరారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఆర్‌టీల యూనియన్ జిల్లా అధ్యక్షుడు సారపు కృష్ణమూర్తిదొర, కోశాధికారి కారం రణదీప్‌దొర,సభ్యులు ముర్ల చిన్నారావు,వజ్రం వెంకటేశ్వరరావు,సన్యాసి నాయకుడు, పల్లం రాజు,కొలాటి ఎలీషాబాబు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా కుండల విక్రయాలు



కాశీపట్నం వారపు సంతలో మట్టికుండలను కొనుగోలు చేస్తున్న గిరిజనులు

అనంతగిరి: మండలంలోని కాశీపట్నంలో బుధవారం జరిగిన సంతలో కుండల విక్రయాలు జోరుగా జరిగాయి. మైదాన ప్రాంతాల వ్యాపారులు, మట్టికుండలను కాశీపట్నం వారపు సంతకు తెచ్చి విక్రయించారు. ఏజెన్సీలోని పలు గ్రామాల్లో గిరిజనులు ఇప్పటికీ మట్టి పాత్రల్లోనే వంటలు చేస్తున్నారు. ఎండాకాలం మట్టికుండల్లో నీటినే తాగుతారు. మట్టి కుండ సైజులను బట్టి రూ. 50 నుంచి 300 వరకు విక్రయించారు.

ఘనంగా అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుక



అయ్యప్ప విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భాగ్యలక్ష్మి, నరసింగరావు దంపతులు

సాక్షి,పాడేరు: అయ్యప్పస్వామి పుట్టిన రోజును బుధవారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయంలో భక్తులతో పాటు,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ తమర్బ నరసింగరావు,సర్పంచ్ కొట్టగుళ్లి ఉషారాణిలు పూజలు జరిపారు.మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తీర్ణత



మాట్లాడుతున్న హెచ్ఎం అనురాధ

కె.కోటపాడు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న ప్రతి విద్యార్థి ప్రణాళికాబద్ధంగా చదవాలని ఎ.కోడూరు హైస్కూల్ హెచ్ఎం అనురాధ తెలిపారు. ఎ.కోడూరు సాంఘిక సంక్షేమ శాఖ సమీకృత వసతి గృహంలో పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ 36 మంది విద్యార్థులు 25 రోజులపాటు ఏకాగ్రత, పట్టుదలతో చదవాలని సూచించారు. ఒత్తిడికి గురికాకుండా మానసిక ప్రశాంతతో పరీక్షలను రాయడం వల్ల మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారన్నారు. సమీకృత వసతి గృహాధికారులు పి.గంగునాయుడు, రమేష్, ఉపాధ్యాయులు మాధవి, బేగం, గోవింద్, పీడీ ప్రసాద్ పాల్గొన్నారు.

వనితా.. నీదే ఘనత

ఆమే అన్నింటికీ మూలం.. ఆమేతోనే అన్నీ సాధ్యం.. ఆమెను సత్కరించుకోవడం అందరి కనీస ధర్మం... సమాజాభివృద్ధికి కృషి చేస్తూ విశేష సేవలందించిన పలువురు మహిళలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- పలువురికి సత్కారం



ముంచంగిపట్టులో మాట్లాడుతున్న గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి విజయ



హుకుంపేట ప్రభుత్వ కళాశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్,సిబ్బంది



పాడేరులో ప్రిన్సిపాల్ రమాదేవిని సన్మానిస్తున్న డిగ్రీ కళాశాల అధ్యాపకులు



ర్యాలీలో పాల్గొన్న సీఐ స్వామినాయుడు, మహిళలు



మహిళా పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న సీతారామన్నదొర

కొయ్యూరు: సమాజాభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సీఐ స్వామినాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బంగారంపేటలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాలు జరగకుండా అందరూ కృషి చేయాలని చెప్పారు. ఆర్ఎస్ఐ చాణక్య, రావణాపల్లి ఎంపీటీసీ సత్యవేణి,బీజేపీ నేత చంద్రరావు పాల్గొన్నారు.వెలుగుకార్యాలయంలో ఎంపీడీవో మేరీరోజ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఏపీఎం శ్రీనివాస్, పలువురు మహిళలుపాల్గొన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మంగళవారం నిర్వహించిన వ్యాసరచన పోటల్లో గెలుపొందిన విద్యార్థులకు కొయ్యూరు గ్రామీణ బ్యాంకు మేనేజర్ సతీష్‌కుమార్ బుధవారం కేజీబీవీ విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు.

ముంచంగిపుట్టు: సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఐద్వా అనుబంధ గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వి.విజయ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక కల్యాణ మండపంలో ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గిరిజన మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వి.విజయ మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు రాణించాలన్నారు. మహిళల సేవలు వెలకట్టలేనివని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిసా విజయ లక్ష్మి, వైస్ ఎంపీపీ సత్యనారాయణ,గిరిజన మహిళా సంఘం సభ్యురాలు ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: స్థానిక ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ సింహాచలంనాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేజీబీవీ, ఇంగ్లిష్ మీడియం పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

విద్యాలయాల్లో ...

సాక్షి,పాడేరు: ఏజెన్సీలోని అన్ని విద్యాలయాల్లోను ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి ఆధ్వర్యంలో అధ్యాపకులంతా స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.రమాదేవితో పాటు మహిళా అధ్యాపకులకు దుశ్శాలువాలు కప్పి,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలతో పాటు గిరిజన ఉద్యోగ,ఉపాధ్యాయ,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలోను మహిళలకు ఘనంగా సన్మానించారు.

మహిళా పారిశుధ్య కార్మికులకు సన్మానం

రంపచోడవరం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రంపచోడవరం పంచాయతీకి చెందిన మహిళ పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేసి, ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆదివాసీ సంరక్షణ సమితి జాతీయ కన్వీనర్ కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో మహిళ పారిశుధ్య కార్మికులు సేవలు అభినందనీయమన్నారు.

ఉన్నత లక్ష్యాలు ఏర్పరుచుకోవాలి



నృత్యం చేస్తున్న గురుకుల పాఠశాల బాలికలు



చిన్నారులు తీర్చిదిద్దిన ముగ్గు

రాజవొమ్మంగి: గిరిజన బాలికలు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకోవాలని స్థానిక ఏపీఆర్ఎస్ ప్రిన్సిపాల్ సత్యవేణి అన్నారు. కఠోర శ్రమ ద్వారా విజయాలను సాధించి తమకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకోవాలని చెప్పారు. మంగళవారం రాత్రి స్థానిక గిరిజనబాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థినులకు వీడ్కోలు పలుకుతూ నిర్వహించిన కార్యక్రమాలు సందడిగా సాగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సత్యవేణి మాట్లాడుతూ దిశనిర్దేశం చేశారు. అనంతరం 7,8,9 తరగతి విద్యార్థినులు ప్రదర్శించిన కోలాటం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకొన్నాయి. చిన్నారులు తీర్చిదిద్దిన రంగవల్లులు ఆకర్షణగా నిలిచాయి.

నిరుద్యోగులకు శిక్షణ

నేనుసైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు శివప్రసాద్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న శివప్రసాద్,సంస్థ డైరెక్టర్లు

కొయ్యూరు: నిరుద్యోగులకు రెండు నెలల పాటు విశాఖలో శిక్షణ ఇచ్చి, పలు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్టు నేనుసైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకులు కె.శివప్రసాద్ తెలిపారు. శిక్షణ కార్యక్రమం పోస్టర్లను ఎంపీ కార్యాలయంలో బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీ ఇండస్ట్రియల్ వెల్డింగ్ తదితర కోర్సుల్లో శిక్షణ ఇస్తామని చెప్పారు. పూర్తి వివరాలకు సురేంద్ర (ఫోన్‌నంబర్ 8466007978) ను సంప్రదించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు పృథ్వీరాజ్, పంచాడ శ్రీరామ్, మూర్తి, స్కిల్ ట్రైనింగ్ ఆర్గనైజర్ వంశీ పాల్గొన్నారు.

150 మంది రోగులకు నేత్ర పరీక్షలు



కంటి పరీక్షలు చేస్తున్న కంటి ఆప్తాలమిస్ట్ మద్దు వెంకటరమణ

నర్సీపట్నం: షిర్డీ సేవా సమాజ్, శంకర ఫౌండేషన్ సౌజన్యంతో స్థానిక సాయిబాబా మందిరంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని షిర్డీ సాయి సేవా సమాజ్ అధ్యక్షుడు కర్రి రాంగోపాల్ ప్రారంభించారు. 150 మంది రోగులకు ఆప్తాలమిస్ట్ మద్దు వెంకటరమణ పరీక్షించారు. వీరిలో 40 మందికి శస్త్రచికిత్సలు చేయనున్నట్లు శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది తెలిపారు. మిగిలిన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేశారు. షిర్డీ సాయి సేవా సమాజ్ సెక్రటరీ వి.రామచంద్ర రాజు, కోశాధికారి లంక ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు పోతుల సత్తిబాబు, సహాయ కార్యదర్శి నంబూరి సత్తిబాబు, కమిటీ సభ్యులు ఎల్ఐసీ వెంకటేశ్వరరావు, కర్రి దుర్గాప్రసాద్, మీసాల సత్యనారాయణ, మంతిన రమణారావు, త్రినాథరావు, కె.శ్రీనివాసరావు, రామారావు పాల్గొన్నారు.

ప్రకృతి వనరుల సేవా కేంద్రం ప్రారంభం



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీపీఎం స్వామినాయుడు

రావికమతం: దొండపూడిలో ప్రకృతి వనరుల సేవా కేంద్రాన్ని ఆ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజరు ఆర్.వి.ఎస్ స్వామినాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో నవ ధాన్యాల సాగు విధానంపై పలు సూచనలు చేశారు. ఎండా కాలంలో భూమిని బీడుగా ఉంచకుండా పీఎండీఎస్ వేసి సారవంతం చేసుకోవాలన్నారు. 30 రకాల విత్తనాలతో 12 కేజీల మొత్తాన్ని ఎకరా భూమిలో వేసుకోవాలన్నారు. విత్తన గుళికలు, బీజామృతం, జల్లెడపట్టిన ఎర్రమట్టి, జల్లించిన కర్రబూడిద తయారీ గురించి వివరించారు. మాజీ సర్పంచ్ గర్రెడ్డి తాతబాబు, ఉప సర్పంచ్ రాజారావు, నాయకులు రామునాయుడు, రాము పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత



రక్తదానం శిబిరాన్ని పరిశీలిస్తున్న వైద్యాధికారి పద్మప్రియ

నాతవరం: రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడిన వారవుతారని గునుపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి వి.పద్మప్రియ తెలిపారు. ఎం.బి.పట్నం హెచ్‌పీసీఎల్ అసిస్టెంటు మేనేజరు బిందుసాయిరామ్ ఆధ్వర్యంలో బుధవారం గునుపూడి పీహెచ్‌సీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని వైద్యాధికారి వి.పద్మప్రియ ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల కంటే రక్తదానం మిన్నదన్నారు. 30 మంది రక్తదానం చేయగా, 30 యూనిట్లు రక్తం సేకరించారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి పద్మప్రియ ఆశ కార్యకర్తలను హెచ్‌పీసీఎల్ అసిస్టెంటు మేనేజరు బిందుసాయిరామ్, హెల్త్ సూపర్‌వైజరు నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంటు జయకుమార్ ఘనంగా సత్కరించారు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుల ఔదార్యం



పిళ్లా రమాకుమారి చేతుల మీదుగా స్నేహితుడి కుటుంబానికి సాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

యలమంచిలి : తమతో పాటు చదువుకున్న స్నేహితుడు మరణించడంతో ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేసి పెద్ద మనసు చాటుకున్నారు ఆ పూర్వ విద్యార్థులు. యలమంచిలి పట్టణంలో తులసీనగర్‌కు చెందిన బొల్లోజు వెంకటప్రసాద్ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. అతనితో చదువుకున్న 1986 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు బుధవారం ఆ కుటుంబానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి చేతుల మీదుగా రూ.లక్షా 13 వేలు ఆర్థిక సాయం అందించారు. మిత్రుని పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మజ్జి గణపతిరావు, కర్రి శ్రీనివాసరావు, సుందరపు బాబ్జీ, అంగా శివాజీ, రమేష్, రంగా రవి, యల్లపు రామనాథం తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక సమీపించడంతో ప్రచారం జోరుగా సాగుతోంది. బరిలో ఉన్న అభ్యర్థులను బలపరిచిన ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామగ్రామాన ప్రచారం చేస్తున్నారు.



పెదబయలులో మాట్లాడుతున్న ఎంపీ మాధవి,ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



ముంచంగిపుట్టు : ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెదబయలు: ఉత్తరాంధ్రపై పూర్తి స్థాయిలో అవగాహన ఉన్న, వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని అరకు ఎంపీ గొట్టేటి మాధవి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ,అరకు నియోజకవర్గ పరిశీలకులు కొండపల్లి కొండబాబు కోరారు. బుధవారం పెదబయలులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో కృషిచేస్తున్నారని చెప్పారు. అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు.. సుధాకర్ విజయానికి కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జర్సింగి సూర్యనారాయణ,ఎంపీపీ బొండా వరహాలమ్మ,జెడ్పీటీసీ కూడ బొంజుబాబు,వైస్ ఎంపీపీ కొర్ర రాజుబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు వంతాల ఆనందరావు,మాజీ జెడ్పీటీసీలు జర్సింగి గంగాభవాని, సూర్యనారాయణ,మాజీ ఎంపీపీ సల్లంగి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు బుధవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. 23 పంచాయతీల్లో గ్రామ సచివాలయాలు,పాఠశాలలకు వెళ్లి పట్టభద్రులను కలిసి సుధాకర్‌కు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, మండల నేతలు కొండలరావు, సన్యాసిరావు,నానిబాబు, అర్జున్,నాగేశ్వరావు, తిరుపతిరావు,సుభాష్, రాంప్రసాద్,పలిరాజు,భాగత్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి పోటీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి కిల్లో రామకృష్ణ,నాయకులు మండలంలోని ములియపుట్టులో బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ఒలిబిరి బాలరాజు,వడ్డే దివ్యభారతి,నాయకులు చెట్టి రవింద్రబాబు,శేఖర్‌పడాల్, గణేష్,సోమన్న,సూర్యప్రకాష్. సింహాచలం పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నాయకులు రంజిత్,మండల కన్వీనర్ సంపత్‌కుమార్,వ్యవసాయ సలహామండలి సభ్యుడు లక్ష్మణ్‌కుమార్, వైస్ ఎంపీపీ రామన్న,కుమారి ప్రచారం చేశారు.

డుంబ్రిగుడ: ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలింపించాలని కోరుతూ బుధవారం గుంటసీమ,రంగిలిసింగి పంచాయతీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కాశీపట్నం వారపు సంతలో ఎంపీపీ శెట్టి నీలవేణి ప్రచారం చేశారు. సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు మదీనా పాల్గొన్నారు.

21న కొత్త అమావాస్య జాతర



కమిటీ సమావేశంలో సన్యాసిపాత్రుడు

నర్సీపట్నం: పట్టణంలో నూకాలమ్మ జాతరకు తగిన ఏర్పాట్లు చేయాలని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ధనిమిరెడ్డి నాగు అధ్యక్షతన కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15, 17, 20 తేదీల్లో అమ్మ జాగరణ ఉంటుందన్నారు. 21న కొత్త అమావాస్య పండగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, ఆలయ కార్యనిర్వాహణాధికారి సాంబశివరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దారాలమ్మ తల్లి పండగ



అన్నదానం చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

నాతవరం: దారాలమ్మ తల్లి పండగను భక్తులు ఘనంగా జరిపారు. బుధవారం వేకువజాము నుంచే నాతవరం, వల్సంపేట పంచాయతీలకు చెందిన భక్తులు అమ్మవారి దర్శనానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. పసుపు కుంకుమ, చీర జాకెట్టు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. అమ్మవారి పండగ ఘనంగా జరుపుకుంటే పంట దిగుబడులు బాగుంటాయని ఈప్రాంతీయులకు అపారమైన నమ్మకం. ఈ సందర్భంగా కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు పైల పోతురాజు, జెడ్పీటీసీ సభ్యురాలు కాపారపు అప్పలనర్స, మాజీ సర్పంచ్ శెట్టి శ్రీను, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, వర్తక సంఘం అధ్యక్షుడు తూతిన నాగేశ్వరరావు, నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

స్వయంభూ గణపతి ఆలయ ప్రారంభం



పునర్నిర్మాణం తర్వాత ప్రారంభించిన స్వయంభూ గణపతి ఆలయం

ఎస్.రాయవరం : నర్సీపట్నం రైల్వేస్టేషన్ సమీపంలోని చినగుమ్ములూరులో పునర్నిర్మించిన సయంభూ విఘ్నేశ్వరాలయ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ఆలయం గోడలపై నృత్య, హేరంబ, విష్ణు గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా యాగశాల ఏర్పాటుచేసి శాంతి హోమం, స్వయంభూ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తుల విరాళాలతో నిర్మించిన ఆలయాన్ని రైలు ప్రయాణికులకు, గ్రామస్తులకు అనువుగా మార్చారు. ఆలయానికి ఆనుకుని ఉన్న కోనేటిని ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. ఇదే ప్రాంతంలో కాశీ విశ్వేశ్వరస్వామి, నవగ్రహాల ఆలయాలు ప్రత్యేకత ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు చేసిన కోలాటం ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

ఓట్లు తొలగింపుపై విచారణ



పాకలపాడులో విచారణ చేస్తున్న అధికారులు

గొలుగొండ: పాకలపాడులో అర్హత కలిగిన పట్టభద్రులకు ఓటు హక్కు కల్పించలేదని ఇచ్చిన ఫిర్యాదులపై అనకాపల్లి ఆర్డీవో చిన్నకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఏడుగురు పట్టభద్రుల నుంచి వివరాలు సేకరించారు. పూర్తి వివరాలు సేకరించి న్యాయం చేస్తామని ఆర్డీవో తెలిపారు. తహసీల్దార్ ఆనందరావు నుంచి వివరాలు సేకరించారు.

ఉత్సాహంగా వాలీబాల్ టోర్నీ

కోటవురట్ల : కైలాసపట్నంలో శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా మండల స్థాయి వాలీబాల్ టోర్నీని వైఎస్సార్ సీపీ నాయకులు సత్యనారాయణరాజు, డీవీ యువసేన గౌరవ అధ్యక్షుడు రాజగోపాలరాజు బుధవారం ప్రారంభించారు. క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో తలపడ్డారు. ఈ టోర్నీని తిలకించేందుకు వచ్చిన మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ గ్రామ ఐక్యతకు గ్రామ దేవతల ఉత్సవాలు దోహదపడతాయన్నారు. యువతలో ఇలాంటి క్రీడా పోటీలు మరింత స్ఫూర్తినిస్తాయన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సిద్ధాబత్తుల నాగేశ్వరరావు, పార్టీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్తుల తాకట్టు సరికాదు

పాయకరావుపేట : ప్రజల సొమ్ముతో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్ఐసీ, ఎస్‌బీఐ ఆస్తుల్ని కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టడం సరికాదని కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన బుధవారం ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని ఆరోపించారు. వాటిని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అనంతరం స్టేట్ బ్యాంకు ఎదుట నిరసన తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ గారా సూర్యారావు, పార్టీ నాయకులు పి.అప్పలరాజు, కె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.